

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

01 గురువారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి




**సిఐ రామకృష్ణారెడ్డి**

**కోదాడ - సెప్టెంబర్ 30 (సత్యనిష్ఠ)** విద్యార్థులు చెడు వ్యసనాలు, మత్తుకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల ను ఎంచుకొని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోలీస్ శాఖ జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యం లో నిర్వహించిన సైబర్ నేరాల పై అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడారు సైబర్ నేరాలు మాదక ద్రవ్యాల నిర్మూలన లో విద్యార్థులు కృషి చేస్తూ డ్రగ్స్ రహిత నేర రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలన్నారు. సమావేశంలో నడిగూడెం ఎస్సై తేజస్విని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు సిహెచ్ కృష్ణ, బి.మహేష్, ఉపేందర్, జాతీయ సేవా పథకం యూనిట్ అధికారి నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారి కళాశాల కు విచ్చేసిన సిఐ రామకృష్ణారెడ్డిని అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

## కూటమి పార్టీల సమన్వయంతో మంచి ఫలితాలు సాధ్యం

- **పార్టీ ఆదేశాల మేరకు క్షత్రస్థాయిలో విస్తృత చైతన్యం చేద్దాం**
- **అరకు పార్లమెంట్ నియోజక వర్గ ఎన్ డి ఏ కూటమి నేతల సమా వేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**
- **కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు గుమ్మడి సంధ్యారాణి**



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా కూటమి పార్టీల మధ్య సమన్వయంతో మంచి ఫలితాలు సాధ్యమవు తామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. విశాఖపట్నం తెదేపా కార్యాలయంలో బుధవారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సౌజన్యంలో అరకు పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అనుసరించాల్సిన విధి విధానాలపై ఆమె చైతన్యం చేశారు. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో విస్తృత స్థాయిలో చైతన్యం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు గుమ్మడి సంధ్యారాణిలు మాట్లాడుతూఎన్ డి ఏ కూటమి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు మరియు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, దాడి రత్నాకర్, అరకు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాల ప్రతినిధులు, బీజేపీ జనసేన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం



**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కేవీకే లో సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), హుజూర్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్పిఎల్) కార్యక్రమంలో భాగంగా పాలకేడు మండలంలోని వివిధ గ్రామాల్లోనీ రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో వరి సాగు విస్తీర్ణం అధికంగా ఉందని కావున వరికి ప్రత్యామ్నాయంగా పప్పు దినుసులు, నూనెగింజ పంటలు, కూరగాయలు, పండ్ల తోటలను సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవచ్చని వివరించారు. ఆయా పంటల సాగు విధానాలు, విత్తన ఎంపిక, ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగం, చీడపీడల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు కులాంకషంగా వివరించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడుతూ, పంటల సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు, సమగ్ర వ్యవసాయ విధానాల ప్రాముఖ్యతను వివరించారు. పంటల సాగుతో పాటు పశుపోషణను సమన్వయం చేసుకోవడం, స్థానికంగా లభించే సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శిక్షణలో భాగంగా వివిధ ప్రత్యామ్నాయ పంటల సాగు పద్ధతులు, పంటల్లో చీడపీడల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ , హుజూర్‌నగర్ ఆర్. రవి, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఏఈవోలు ఎం. గోపి, రియాజ్ తదితరులతో పాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## నియమ నిబంధనలు పాటించని వైన్ షాప్‌లపై చర్యలు తీసుకోవాలి

- **ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేత**
- **ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్**




**నల్లగొండ-సెప్టెంబర్ 30 (సత్యనిష్ఠ)**

నల్గొండ జిల్లా మధ్య నిషేధ, అబ్కారీ డిప్యూటీ కమిషనర్ కి విన్నవించటం ఏమనగా నల్లగొండ జిల్లాలో, పట్టణంలో వైన్సులు రాష్ట్ర ప్రభుత్వం ఉదయం 10 నుండి రాత్రి పది గంటల వరకు మద్యం అమ్మకాలు సమయం ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వాన్నియమా నిబంధనలు దొంగలు తొక్కి ఉదయం తొమ్మిది గంటల వైన్స్ ఓపెన్ చేసి రాత్రి పదిన్నర 11 గంటల వరకు ఇష్టానుసారంగా అమ్మకాలు చేయడం జరుగుతుంది వైన్సుకు ప్రభుత్వం ఇచ్చిన పరిధి స్థలం కాకుండా వెయ్యరు ఎకరం రెండు ఎకరాల ప్రాంగణాల్లో యదేచ్ఛగా కుర్చీలు బల్లలు వేసి వ్యాపారం చేయడం జరుగుతుంది. తినుబండారాలు కూడా ఎమ్మార్పీ రేట్లు కాకుండా ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. వైన్స్ మద్యం విక్రయాలు షాపులు సకాల టైంలో బంద్ చేయకపోవడం ద్వారా నల్గొండ పట్టణంలో నిరుపేద విద్యార్థులు హాస్టల్ ల నుండి రాత్రి పడుకునే ముందు బయటకు వచ్చి అధిక మొత్తంలో మద్యం సేవించి యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుంది కావున సకాలంలో వైన్సులు బందు అయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని నియమ నిబంధనకు విరుద్ధంగా నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్, సంగం కమిటీ సభ్యులు ఈరిగి బిక్షం, కమల నరేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ & ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పర్యటన షెడ్యూల్



**విఆర్ పురం-సత్యనిష్ఠ:** పోలవరం జిల్లా ఉదయం :గం;10-00 లకు ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో నిర్వహించే "ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు" పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం. 11.00గంటలకు చిన బండిరేవు మాధవరావు పేట మాజీ ఎంపీటీసీ సభ్యులు "పొడియం కృష్ణ" గారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి .మధ్యాహ్నం 12.30 గంటలకు తోటపల్లి గ్రామంలో "తూము రాజేష్ " గారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ఎన్ డి ఏ కూటమి మండల పార్టీల అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యూనిట్ అండ్ క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు

## నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లేట్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

### ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి







నల్లగొండ -సెప్టెంబర్ 30( సత్య నిష్ఠ): నారాయణ పాఠశాలలో ఎల్ కే జి, యూ కే జి విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాము ను ప్రారంభించడం జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏజిఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. విద్యార్థులు మరియు తల్లి దండ్రులతో పాటు అక్కడ ప్రదర్శించిన టీఎల్ఎం లను విక్షించడం జరిగినది. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు టీఎల్ఎం ను ఎక్స్ప్లయిన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి, కోఆర్డినేటర్ హరీష, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

### బచ్చల కురి కృష్ణ



**సత్యనిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ :** సీఎం సహాయ నిది పేదల పాలిట వరం అని కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా కార్యదర్శి బచ్చలకూరి కృష్ణప్రసాద్ అన్నారు బుధవారం హుజుర్నగర్ పట్టణ కేంద్రం లో ని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో కల్మలచెరువు గ్రామానికి చెందిన అమరవరపు మేరమ్మ భర్త లింగయ్య గారికి రూ.సీఎం సహాయ నిది నుండి మంజూరి అయినా 32500 రూపాయల ను బాధిత కూటింబానికి అందించారు ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ఇట్టి చెక్కును అందించి నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న పేద,మధ్యత రగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి దెయం గా పని చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పున్నా నాగరాజు, కల్మలచెరువు గ్రామ కాంగ్రేస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అమరవరపు గిరి,గ్రామ కాంగ్రేస్ పార్టీ ఎాజ సెల్ అధ్యక్షులు అమరవరపు శ్రీను లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- మల్లు లక్ష్మి పై దాడిని ఖండించండి నేతలపై పోలీసులు జులూమ్ నశించాలి
- ములకలపల్లి రాములు



**కోదాడ - సెప్టెంబర్ 30 (సత్యన్నిష్ఠ)**
చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యం లో హైదరాబాదు లో బుధవారం జరిగిన ర్యాలీ సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటం మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మిని గోరంగా ఈడ్చుకు వెళ్ళటం, ఇలాంటి చర్యలు ప్రజలు ప్రజా తంత్ర వాదులు ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విజ్ఞప్తి చేశారు. శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న నాయకత్వం పైన పోలీసుల ధమన కాండ సరైన కాదని ఆయన అన్నారు. బుధవారం పట్టణం లోని జుట్టుకొండ బసవయ్య ఇంటి లో జరిగిన పట్టణ కమిటీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సర్ కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాదు లో శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న అఖిల పక్ష నాయకులు పైన పోలీసుల జులూమ్ సరైంది కాదని ఆయన అన్నారు. మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ని మహిళా అని చూడ కుండా పోలీసులు ఈడ్చుక వెళ్ళటం దుర్మార్గం చర్యని ఆయన అన్నారు. అఖిల పక్ష నేతల్ని అక్రమంగా అరెస్టు చేయటం ఉద్యమాన్ని ఆప లేరు అని ఆయన విమర్శించారు. ఈ యొక్క సమావేశం లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వర రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ, సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

**వీఆర్ పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా ఓటు హక్కు పరిరక్షణకు పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియ అవసరం ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని వి.ఆర్.పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండిమేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్ ఎన్నికల సంఘం పనితీరుపై, ఓటర్ల జాబితా నిర్వహణకు సంబంధించి వ్యక్తమవుతున్న అభ్యంతరాల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు వారు మాట్లడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, ఓటర్ల వివరాల నిర్వహణకు



సంబంధించి వస్తున్న ఆరోపణలపై సమగ్రం గా పరిశీలన జరిపించాలని ఈ అంశంలో రాష్ట్రపతి జోక్యం చేసుకుని, ఆరోపణలపై విచారణ జరిపించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని మా డిమాండ్ ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, క్షేత్రస్థాయిలో అధికారుల వద్ద ఉన్న ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతూ. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల ఓటు హక్కుతో ఎలాంటి జోక్యం జరిగినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తుందని తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా నిర్వహణపై ప్రజలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీకోవాలని కోరారు.

# ఆర్టిఐ ఆవిర్భావ పోస్టర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ జే శ్రీనివాస్

**నల్లగొండ-సెప్టెంబర్ 30 (సత్య నిష్ఠ)**
అక్టోబర్ 7 రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం మరియు అవగాహన సదస్సు పోస్టర్ను ఈరోజు నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ గారు తన చాంబర్లో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రజలకు ఆర్టిఐ మీద అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా మంచి పరిణామం ప్రజలు అడిగే ఆర్టీఐ ప్రశ్నలకు అధికారులు తగిన సమయంలో సమాధానం ఇవ్వడం ప్రభుత్వ అధికారుల బాధ్యత ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా ఆర్టిఐ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమం ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్న మాట్లడుతూ రవీంద్రభారతిలో అక్టోబర్ 7న జరిగే ఆవిర్భావ దినోత్సవం మరియు అవగాహన సదస్సు మా యొక్క జాతీయ అధ్యక్షులైన డాక్టర్ చంటి గారు, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్ గారు మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్లను కూడా పిలవడం జరిగినది. కావున మేధావులు, సంఘ సంస్కర్తలు, విద్యార్థులు, ప్రజలు అందరూ ఆహ్వానితులే కావున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాటి రాజేష్, జిల్లా కన్వీనర్ వద్ది దుర్గయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవి, జిల్లా సెక్రటరీలు తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్,జంగిలి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి మంజూరు ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

- అభివృద్ధి మాది, ఆర్భాటం మీదా?
- జీవో బీఆర్ఎస్‌ది, శిలాఫలకం కాంగ్రెస్‌దా?
- రూ.26 కోట్ల నిధులు, జీవో నెంబర్ 442, ప్రభుత్వ రికార్డులే రుజువు చేస్తున్నాయి.
- ఎమ్మెల్యే కమీషన్ల కోసమే ఆసుపత్రి పనుల్లో జాప్యం.
- సోషల్ మీడియా యుగంలో మీ అబద్ధాలు దాగవు మంత్రి గారూ!
- నాడు కేసీఆర్ హయాంలో ఉచిత డయాలసిస్. నేడు కాంగ్రెస్ పాలనలో రోగులకు అవస్థలు!
- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.




కోదాడ - సెప్టెంబర్ 30 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణ పరిధి లోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. వినూత్నంగా జీవో నెంబర్ 442 ఉన్న టీ షర్ట్ ను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయి లో విమర్శలు చేశారు. కోదాడ లో కాంగ్రెస్ పార్టీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ఒక పెద్ద అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్నారని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తామే తీసు కొచ్చినట్లు డబ్బా కొట్టు కుంటున్నారని బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వ రికార్డుల సాక్షిగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచు తున్నానని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయం లో పెరుగుతున్న జనాభాకు, కోదాడ ప్రజల అత్యవసర వైద్య అవసరాలకు అను గుణంగా, మాతా--శిశు ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించానని తెలిపారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో, తన పట్టుదల తో రూ.26 కోట్ల నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. జీవో నెంబర్ 442, తేదీ 09-08-2023 (+.ా. చీ.442, డేటెడ్ 09-08-2023)లి ద్వారా నిధులు మంజూరు చేసింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా? అని ప్రశ్నించారు. ఆగస్టు 2023 లో రాష్ట్రం లో అధికారం లో ఉన్నది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. నేను తెచ్చిన నిధులు, నేను తెచ్చిన జీవోపై మీ పేర్లు చెక్కు కుంటే అది మీ అభివృద్ధి అయిపోదు. అబద్ధం అవుతుంది, అని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. రాష్ట్రం లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే నెల తిరక్కుండానే ముగ్గురు మంత్రులు కోదాడ కు వచ్చి హడావుడి గా కొబ్బరి కాయలు కొట్టి, శిలాఫలకాలు వేశారని ఆయన విమర్శించారు. అయితే కొబ్బరి కాయ కొట్టిన రోజే నిధులు ఉన్నప్పుడు, దాదాపు ఒక సంవత్సరం పాటు అక్కడ తట్టెడు మట్టి ఎందుకు పోయ లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిద్ర మత్తుపై, చేతకాని తనంపై కోదాడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాతే పనులు ప్రారంభించారని, ప్రారంభించిన పనులు కూడా నేటికీ నత్తనడకన సాగు తున్నాయని ఆరోపించారు. పనుల్లో సొంత పెత్తనాలు, కాంట్రాక్టుల కమిషన్ల దందా ఎక్కువైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తన తెలివి తేటలన్నీ హాస్పిటల్ బిల్డింగ్ పైనే చూపిస్తున్నారని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. వేసిన బండలు తీయించడం, మళ్లీ కొత్త బండలు వేయించడం తప్పు అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు. కమిషన్ల కోసం, అహంకారం కోసం పనులు ముందుకు సాగ కుండా అడ్డు కోవడం లోనే ఎమ్మెల్యే సమయం అంతా సరి పోతోందని ఆరోపించారు. వారానికి ఒకసారి హెలికాప్టర్ వేసుకుని రావడం, గాలి మాటలు మాట్లాడడం, అంతా నా గొప్ప తనమే అని పత్రికల్లో కలర్ ఫుల్ ప్రకటనలు ఇచ్చు కోవడం ఉత్తమ్ కు ఫ్యాషన్ అయి పోయింది అని అన్నారు. "దయచేసి ఇప్పటికైనా ఇలాంటి చిల్లర వేషాలు మానేయి ఉత్తమ్!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. నువ్వు మేనేజ్ చేసి, నువ్వు చెప్పినట్టు రాసే పత్రికల రోజులు కావు ఇవి. ఇది సోషల్ మీడియా యుగం. ప్రతి ఒక్కరి చేతి లో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంది. గూగుల్ లో కొడితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీ నిమిషం లో బయట పడుతుంది అని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో 100 పడకల ఆసుపత్రి తో పాటు కోదాడ ప్రభుత్వాసుపత్రి లో కిడ్నీ రోగుల కోసం ఐదు పడకల డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయించి, వందలాది మంది కి ఉచిత వైద్యం అందించామని బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. అయితే కాంగ్రెస్ పాలనలో ఆ డయాల సిస్ సెంటర్ ఎందుకు ఆగి పోయిందని ప్రశ్నిం చారు. ఉత్తమ్. ఒక మంత్రిగా పెరుగుతున్న డయా లసిస్ బాధితుల ప్రాణాల కోసం నువ్వు తీసుకున్న చర్యలేమిటి? అని నిలదీశారు. తన శాసన సభ్యత్వ కాలంలో ప్రజల కోసం తెచ్చిన ప్రతి రూపాయి కోదాడ అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టానని, ప్రజల కోసం తాను ప్రారంభించిన ప్రతి పని పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగేది లేదని బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ 100 పడకల హాస్పిటల్ జీవో మరియు రూ.29 కోట్ల నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వ లేదని మీరు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి బొల్లం మల్లయ్య యాదవ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కోదాడ ప్రజలకు అబద్ధాలు చెప్పి తప్పుదోవ పట్టించి నందుకు మీరు ముక్కు నేలకు రాస్తారా?అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గాలి మాటలు, అబద్ధాల ప్రచారాలు కట్టి పెట్టి ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని, లేక పోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన సీఎం

- సీఎం రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలి
- బివిహెచ్‌పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దెల రాజేష్

హైదరాబాద్ --సెప్టెంబర్ 30 (సత్య నిష్ఠ ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డిని వికలాంగుల హక్కుల చట్టం కింద అరెస్ట్ చేసి జైలుకు పంపాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన వికలాంగుల రౌండ్ టేబుల్ సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డిని వికలాంగుల హక్కుల చట్టం కింద అరెస్ట్ చేసి జైలుకు పంపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వికలాంగుల సమస్యలపై సోషల్ జస్టిస్ పార్టీ నిర్వహించిన వికలాంగుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ వికలాంగుల సమాజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 6000లకు పెంచుతామని



ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తిస్తామని తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని వికలాంగుల సమాజాన్ని నమ్మించి వికలాంగుల ఓట్లను వేయించుకుని అధికారంలోకి వచ్చిన నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మూడేళ్ల పరిపాలనలో అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా తెలంగాణ వికలాంగుల సమాజంపై అడుగడుగున వివక్ష ప్రదర్శిస్తూ ఎన్నికల సమయంలో తన పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలనే మర్చిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానసిక వికలాంగుడిలా ప్రవర్తిస్తున్న తీరు బాధాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే తన తీరు మార్చు కొని అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంతోపాటు పారాలింపిక్స్-20024లో సత్తాచాటిన యువ అథ్లెట్ దీప్తి జీవాంజికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్రంలో వికలాం గుల క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా వికలా ంగుల క్రీడాకారులకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టా లని రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వికలాంగులందరినీ పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ఉన్న ఐదు శాతం రిజర్వేషన్ 100 శాతం కు పెంచి వివాహంతో సంబంధం లేకుండా ఆసరా పింఛన్ వచ్చే ప్రతి వికలాంగునికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు చేయించలేని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం బర్తరఫ్ చేయించాలని ముఖ్యంగా రాష్ట్రంలో దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించలేని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పి వెంటనే వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వికలాంగుల సంఘాలు ఐక్య ఉద్యమాలతో తమ పోరాటాలను ఉధృతం చేస్తామని వెల్లడించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న పలు వికలాంగుల సంఘాల ప్రతినిధులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలకు కాదు... న్యాయపోరాటానికి ముందుకు రండి!

**సమస్య ఎంత పెద్దదైనా చట్టపరమైన పరిష్కారం ఉంది**

**ప్రజలు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దు**

**బాధితులకు అండగా తెలంగాణ జేఏసీ న్యాయ సహాయం అందిస్తాం**

**నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి**

**నల్లగొండ జిల్లా కేంద్రం, సెప్టెంబర్ 30(సత్యనిష్ఠ)** నల్లగొండ జిల్లాకు చెందిన రైస్ మిల్లర్ మహేందర్ రాసినట్లు ప్రచారంలో ఉన్న సూసైడ్ లేఖలో తనకు రూ.167 కోట్ల మేర ఆర్థిక నష్టం జరిగిందని, కొంతమంది వ్యక్తుల వల్ల తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని పేర్కొన్న అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలంగాణ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు.

సెటిల్‌మెంట్ పేరుతో డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని, తనకు రావాల్సిన భారీ మొత్తాన్ని అడ్డుకున్నారని, తన కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని మహేందర్ లేఖలో పేర్కొన్నట్లు సమాచారం ఉందన్నారు. లేఖలో కొంతమంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర వ్యక్తుల పేర్లను ప్రస్తావిస్తూ ఆరోపణలు చేసినట్లు తెలుస్తోందన్నారు. అయితే లేఖలోని ఆరోపణలు




నిజమా కాదా అనేది సమగ్ర దర్యాప్తు ద్వారా తేలాల్సిన అంశమని పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు. ఎవరిపైనా ముందస్తుగా తీర్పు చెప్పకుండా, అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన కోరారు.

**ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు**

రైతులు, కౌలు రైతులు, కార్మికులు, వ్యాపారులు, విద్యార్థులు, విద్యార్థినులు, మహిళలు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా జీవితంలో ఎదురయ్యే సమస్యల కారణంగా క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దని పురుషోత్తం రెడ్డి విజ్ఞప్తి చేశారు. "ప్రాణం పోతే సమస్యకు పరిష్కారం ఉండదు. సమస్య ఎంత పెద్దదైనా దానికి ఒక చట్టపరమైన మార్గం ఉంటుంది. అన్యాయం జరిగిందని భావిస్తే న్యాయపోరాటం చేయాలి. ఒంటరిగా బాధపడకుండా సహాయం కోరాలి" అని ఆయన అన్నారు. తెలంగాణ జేఏసీ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పురుషోత్తం రెడ్డి ఈ ప్రకటన చేశారు.

**తెలంగాణ జేఏసీ 5 ప్రధాన డిమాండ్లు**

1. మహేందర్ సూసైడ్ లేఖలో పేర్కొన్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి.
2. రూ.167 కోట్ల ఆర్థిక వివాదానికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందాలు, లావాదేవీలు, పత్రాలు, బ్యాంకు లావాదేవీలను చట్టపరంగా పరిశీలించాలి.
3. సూసైడ్ లేఖలో ప్రస్తావించిన వ్యక్తుల పాత్రపై ఆరోపణల ఆధారంగా కాకుండా, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి.
4. ఆర్థిక, భూ, వ్యాపార, కుటుంబ లేదా ఇతర వివాదాల్లో చిక్కుకున్న ప్రజలకు న్యాయపరమైన సహాయం అందించేందుకు ప్రత్యేకంగా స్పందించే వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేయాలి.
5. ఆత్మహత్యల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, తీవ్రమైన సమస్యల్లో ఉన్న వ్యక్తులకు తక్షణ సహాయం, కౌన్సెలింగ్ మరియు న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు తెలంగాణ జేఏసీ కార్యాచరణ పిలుపు

ప్రజలు ఎవరైనా ఆర్థిక మోసానికి గురైనా, భూ వివాదంలో చిక్కుకున్నా, వ్యాపార భాగస్వామి మోసం చేసినా, అధికారుల వద్ద సమస్య పరిష్కారం కాకపోయినా, రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్యను ఆలోచించకుండా ముందుగా న్యాయ సహాయం పొందాలని తెలంగాణ జేఏసీ విజ్ఞప్తి చేస్తోంది."మీ సమస్యను దాచుకోవద్దు... మీ బాధను ఒంటరిగా మోసుకోవద్దు... చట్టం ద్వారా పోరాడండి. న్యాయం కోసం మీతో పాటు తెలంగాణ జేఏసీ ఉంటుంది" అని పురుషోత్తం రెడ్డి తెలిపారు.

న్యాయ సహాయం లేదా సమస్యపై చట్టపరమైన మార్గదర్శకత్వం అవసరమైన వారు నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ పురుషోత్తం రెడ్డిని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రాణం విలువైనది... సమస్య తాత్కాలికం. ఆత్మహత్య కాదు --- న్యాయపోరాటమే మార్గం!"

పురుషోత్తం రెడ్డి, చైర్మన్, తెలంగాణ జేఏసీ --- నల్లగొండ జిల్లా.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కోదాడ - సెప్టెంబర్ 30 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజక వర్గం పరిధి లోని నడిగూడెం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో పీఎం శ్రీలో భాగంగా బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులు, బాలికలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడటం అలరించింది. తెలంగాణ సాంప్రదాయము, సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రాధాన్యతను సంతరించు కుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని తెలంగాణ పండుగగా జరుపు కుంటున్నారని అన్నారు. బతుకమ్మ జరుపు కోవడానికి గల కారణాల ను ఆమె వివరించారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభించే బతుకమ్మ సద్దుల బతుకమ్మ తో ముగుస్తుందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాడిన పాటలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

